కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 20 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 199, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జార్ఖండ్‌లో కాంగ్రెస్ జేఎంఎం పొత్తు

70 సీట్లలో కలిసి పోటీచేయాలని నిర్ణయం
డీజీపీ అనురాగ్ గుప్తాపై ఈసీ వేటు



2

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన గవర్నర్
నవంబర్ 4 నుండి శాసనసభ సమావేశాలు
ప్రధానిని కలిసేందుకు ఢిల్లీ పయనం
కాశ్మీర్ ముఖ్యమంత్రి : ఒమర్ అబ్దుల్లా

2

# అరే...పిచ్చి కేటీఆర్

## పథకాల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేసి నీతులు చెబుతున్నారా!

- కేటీఆర్, హరీష్‌లు బుద్ధి వుండే మాట్లాడుతున్నారా
- మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు
- ఎస్ఎల్‌బీసీలో ఐదు వేల కోట్లు దోచుకుతిన్నారు
- ఓడిపోయినోళ్లు సిగ్గు లేకుండా రోడ్లమీద తిరుగుతున్నారు
- నగరంలో కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోంది
- కిషన్ రెడ్డి గురించి మాట్లాడటం వేస్ట్, సమయం వృధా
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ పేర్లతో ఏడు లక్షల కోట్లు దోచుకున్నారు



హైదరాబాద్ అక్టోబర్ 19(నిఘా న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్, చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, హరీష్‌కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా, కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు. అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్‌టీపీలతో సమస్య పరిష్కారం కాదని స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీ అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ..మిగతా 2లో



## అమరావతిని ప్రజలు ఆమోదించారు

చరిత్రను తిరగ రాసి
రాజధాని కలను
సాకారం చేస్తున్నాం
దేవతల భూమిలో
నిర్మాణ పనులు
పునఃప్రారంభం
సీఆర్‌డీఏ పనులను
ప్రారంభించిన
చంద్రబాబు

అమరావతి అక్టోబర్ 19 (నిఘా న్యూస్): అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ..మిగతా 2లో

## ఫోన్ టాపింగ్ కేసు... ఎందుకు మూలన వడ్డది



కేటీఆర్ ఎక్కువగా అరవకు
కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
ఫోన్ ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగా నిజం కాదా!
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2

## హరీష్ కేటీఆర్... ఫామ్ హౌజ్‌లపై నిజ నిర్ధారణ కమిటీ

కబ్జాదారులపై అంకుశంగా పనిచేస్తున్న హైడ్రా
త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబానిది
దోపిడీల చరిత్ర కేసీఆర్ కుటుంబానిది
రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ నిప్పులు

హైదరాబాద్ అక్టోబర్ 19(నిఘా న్యూస్): తెలంగాణను దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని, అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును ..మిగతా 2లో



## వచ్చే సీజన్ నుంచి పంట బీమా

మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా రైతుభరోసా
మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్ అక్టోబర్ 19(నిఘా న్యూస్): తెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చిన తర్వాత రాబోయే సీజన్ నుంచి రైతుభరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట బీమా పథకం వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని వెల్లడిరచారు. రాష్ట్రంలో రైతు బీమా, రుణ మాఫీ, రైతు భరోసా, ధాన్యం, పత్తి, ఇతర పంటల కొనుగోళ్లు కనీస మద్దతు ధర, ఇతర వ్యవసాయ అంశాల గురించి మంత్రి మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక రాగానే రాబోయే పంట కాలం నుంచి రైతులకు ఎకరాకు రూ.7500 సాయం అంది స్తామని తెలిపారు. హైదరాబాద్ బీఆర్కేఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతు కుటుంబాలను గుర్తించి డిసెంబరులోగా వారి బ్యాంకు ఖాతా ల్లో నిధులు జమ చేస్తామన్నారు. అదేవిధంగా రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న, నిర్ధారణ కాని రైతు ..మిగతా 2లో



## ఒక్కరోజే 20 విమానాలకు బాంబు బెదిరింపులు

ఎలాంటి పేలుడు పదార్థాలు లభించని వైనం
గత వారం రోజుల్లో 70కి పైగా బెదిరింపులు
అప్రమత్తమైన కేంద్ర విమానయాన సంస్థ

న్యూఢిల్లీ అక్టోబర్ 19(నిఘా న్యూస్): దేశంలో విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా శనివారం తెల్లవారుజాము నుంచి 20కి పైగా విమానాలకు బెదిరింపులు రావడం గమనార్హం. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇండి గోకు చెందిన ఐదు, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐదు, విస్తారాకు చెందిన మూడు విమానాలతో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమా నాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ నుంచి లండన్ బయ ల్దేరిన విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారిమళ్లించారు. ఇక, పారిస్-హాంకాంగ్, దిల్లీ-పారిస్ విస్తారా విమానాలకు కూడా ఈ తరహా బెదిరింపులు రాగా, వాటిని అత్యవసరంగా దించేశారు. ముంబయి-ఇస్తాంబుల్, ..మిగతా 2లో



## లంచం అడిగితే వేటు తప్పదు

జనసేనలో భారీగా చేరికలు
గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి
జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



2

## కోర్టు ఆదేశాల మేరకు గ్రూప్-1 మెయిన్స్

అభ్యంతరాలు ఉంటే సుప్రీం కోర్టుకు వెళ్లండి: డీజీపీ



హైదరాబాద్ అక్టోబర్ 19(నిఘా న్యూస్): గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడిరచారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ..మిగతా 2లో

## రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు



చలో సెక్రెటేరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
బండి సంజయ్ అరెస్ట్, బిజెపి ఆఫీస్‌కు తరలింపు

2

## శారదా పీఠానికి ఇచ్చిన భూములు రద్దు



విశాఖలో15 ఎకరాల స్థలం విలువ
220 కోట్లు అయితే.. కేవలం 15 లక్షలకు
స్వాములోరి పీఠానికి వైసీపీ ఇచ్చిన వైనం
శ్రీవారి సన్నిధిలోని అక్రమ నిర్మాణం పైనా చర్యలు

2



## అరే...పిచ్చి కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఫ్లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ, కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు తిరిగి వేల కోట్లు సంపాదించి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని డబ్బులు సంపాదించారంటూ మండిపడ్డారు. కేటీఆర్ నల్గొండ మంత్రులు రెచ్చగొడితే రెచ్చిపోరని, స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని స్పష్టం చేశారు. అసలు కేటీఆర్, హరీష్ రావులు నాయకులే కాదని అన్నారు. అన్నింటిలో భాగస్వామ్యాలు ఉన్నాయని, నారాయణ సంస్థల్లో హరీష్‌కు వాటా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డికి ఏమీ తెలియదని, ఆయన గురించి మాట్లాడం వేస్ట్ అంటూ కామెంట్స్ చేశారు. ఆయన రాజకీయ నాయకుడు కాదన్నారు. కేటీఆర్, హరీష్ దొంగలని... అందుకే వాళ్ళ విషయాలు అందరికీ తెలియాలని మాట్లాడుతున్నానన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలిసి కాళ్ళు పట్టుకుని మరీ ఇండియాకు రావొద్దని బ్రతిమిలాడినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ వాళ్లంటే ఎందుకు అంత కోపమని ప్రశ్నించారు. విషం పెట్టి చంపండి, లేదంటే మేమే చచ్చి పోతాం‘ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్ మూసీ ప్రజలను రెచ్చ గొడుతున్నారుని వాళ్ళ ఇంటి వద్ద ఎక్కడపడితే అక్కడ శాంతియుత పద్ధతిలో నిరసన చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడిరచారు.

### హరీష్ కేటీఆర్... ఫామ్ హౌజ్‌లపై
## నిజ నిర్ధారణ కమిటీ

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి’ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుందన్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డ పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గులాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

### లంచం అడిగితే
## వేటు తప్పదు

అమరావతి అక్టోబర్ 19 (నిఘా న్యూస్): జనసేనలో చేరికలు తమపై విశ్వాసాన్ని మరింత పెంచాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముద్రగడ క్రాంతి, గుంటూరుకు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు, నలుగురు జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సామినేని ఉదయభానుపై నమ్మకం ఉంచి ఎన్టీఆర్ జిల్లా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్‌శాఖ పనిచేస్తోంది. అవినీతికి ఆస్కారంలేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూపాయి లంచం లేకుండా, ఎవరి సిఫారసులు లేకుండా బదిలీలు జరిగాయి. కూటమి ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా క్షుణ్ణంగా పరిశీలించి బదిలీలు చేశాం. లంచం అనే పదం వినిపిస్తే కార్యాలయం నుంచి వెళ్లిపోవాల్సిందే. గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని మా దృష్టికి రాగానే చర్యలు చేపట్టాం. ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, నీటి పరీక్షలు నిర్వహించాం. నిధులు మంజూరు చేశాం. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చటం కోసం సిద్ధంగా ఉన్నాం‘ అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# అమరావతిని ప్రజలు ఆమోదించారు

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ‘చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం‘ అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం. భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామన్నారు. మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని



మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ‘ మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. ద్కైవ నిర్ణయం. ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం‘అని వెల్లడిరచారు. ‘మన సంకల్పం చాలా గొప్పది. హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుందని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది. అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం‘ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

### ఒక్కరోజే 20 విమానాలకు
## బాంబు బెదిరింపులు

మొదటి పేజీ తరువాయి...

దిల్లీ-ఇస్తాంబుల్, జోధ్‌పుర్-దిల్లీ, హైదరాబాద్-చండీగఢ్, జెడ్డా-ముంబయి ఇండిగో విమానాలకు ఉదయం బెదిరింపులు వచ్చాయి. వీటిల్లో కొన్నింటిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మరికొన్నింటి టేకాఫ్‌ను ఆపేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ పరిణామాలపై ఇండిగో స్పందించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యధిక ప్రాధాన్యం అని, దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. దుబాయ్ నుంచి జైపుర్‌కు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఎఐ 196) విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జైపుర్‌లో అత్యవసరంగా దించేశారు. బెంగళూరు నుంచి ముంబయికి వెళ్లేందుకు టేకాఫ్‌కు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను విమానం నుంచి దింపి క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత అది నకిలీ బెదిరింపుగా తేలింది. దీంతో పాటు ఈ సంస్థకు చెందిన మరో నాలుగు విమానాలకు కూడా బెదిరింపులు వచ్చాయి. గడిచిన వారం రోజుల్లో దాదాపు 70కి పైగా విమానాలకు ఇంటువంటి నకిలీ బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ఈ వరుస బాంబు బెదిరింపులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ బెదిరింపులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా బాంబు బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై నిషేధం విధించే అవకాశం ఉందని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఇటీవల తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఉన్న నిబంధనల్లో మార్పులు చేయాల్సి ఉందన్నారు.

### ఫోన్ టాపింగ్ కేసు...
## ఎందుకు మూలన వడ్డది

హైదరాబాద్ అక్టోబర్ 19 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాం కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ’ కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా. రేవంత్ రెడ్డి, నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయట పడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి’ అన్నారు.

## శారదా పీఠానికి ఇచ్చిన భూములు రద్దు

విశాఖపట్నం అక్టోబర్ 19(నిఘా న్యూస్): విశాఖ శారదా పీఠంకు గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలం విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ శారదా పీఠంకు ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి సన్నిధిలో శారద పీఠం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇచ్చింది. విశాఖలో15 ఎకరాల స్థలం విలువ రూ.220 కోట్లు అయితే కేవలం రూ.15 లక్షలకు స్వాములోరీ పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చేసిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. విశాఖ నుంచి వచ్చిన నివేదికను కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతలు తొక్కి పెట్టినట్లు సమాచారం. వెంటనే ఫైల్ తెప్పించుకొని అధికారులపై సీరియస్ అయ్యారు. ఆపై నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా ఉన్న భూమిని కట్టబెట్టడాన్ని రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ప్రభుత్వం సోమవారం అధికారికంగా ఉత్వర్వులను జారీ చేయనుంది. అలాగే తిరుమల శ్రీవారి సన్నిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పీఠం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

శ్రీనగర్ అక్టోబర్ 19(నిఘా న్యూస్): జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో ఢిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మొదటి శాసనసభా సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నాయకుడు ఒమర్ అబ్దుల్లా(54) ప్రమాణం చేశారు. అయితే జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికరణం 370తో పాటు, జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదాను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. అబ్దుల్లా కుటుంబం నుంచి సీఎంగా పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి ఒమర్ అబ్దుల్లా. తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా గతంలో సీఎంగా విధులు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన అనంతరం ఒమర్ అమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలనే డిమాండే తొలి క్యాబినెట్ తీర్మానమని పేర్కొన్నారు.

# జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

**జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ**
**వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై జిఎస్టీ తగ్గింపునకు సుముఖం**
**సీనియర్ సిటీజన్ల బీమా పాలసీలపై జిఎస్టీ మినహాయింపుపై చర్చ**

న్యూఢిల్లీ అక్టోబర్ 19(నిఘా న్యూస్): జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రికింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అలాగే రూ.10 వేల్లోపు ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది.అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. సాధారణ పౌరులకు నిర్దేశిత పరిమితి వరకు మినహాయింపు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య, సాధారణ బీమా ప్రీమియంలపై జీఎస్టీ విధించే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా టర్మ్, ఆరోగ్య బీమా పాలసీలను మినహాయించాలన్న చర్చ జరిగింది.



### జార్కండ్‌లో
## కాంగ్రెస్ జేఎంఎం పొత్తు

రాంచీ అక్టోబర్ 19 (నిఘా న్యూస్): జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ, అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. 81 అసెంబ్లీ స్థానాలకుగానూ 70చోట్ల ఈ రెండు పార్టీలు అభ్యర్థులను నిలబెడతాయని జార్కండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వెల్లడిరచారు. సీట్ల పంపకాలపై ప్రస్తుతం మరిన్ని వివరాల్లోకి వెళ్లదల్చుకోలేదు. మా మిత్రపక్షాల నేతల సమక్షంలో సీట్ల సంఖ్యను ఫైనల్ చేసుకుంటామని మీడియాకు వెల్లడిరచారు. మిగతా 11 స్థానాల్లో ఆర్జేడీ, వామపక్ష పార్టీలతో చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే సోరెన్ ప్రకటనపై ఆర్జేడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జేఎంఎం, కాంగ్రెస్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాయంటూ స్పందించింది. ఎన్నికల్లో పోటీ విషయంలో తమ ముందు అన్ని అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. 15- 18 స్థానాల్లో ఒంటరిగానే భాజపాను ఓడించే సత్తా ఆర్జేడీకి ఉందని వ్యాఖ్యానించింది. జార్కండ్ ఎన్నికలకు ఇటీవలే నోటిఫికేషన్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13, 20 తేదీల్లో ఓటింగ్ జరగనుండగా అదే నెల 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలావుంటే ఎన్నికల వేళ జార్కండ్ తాత్కాలిక డీజీపీ అనురాగ్ గుప్తాపై ఎన్నికల సంఘం వేటువేసింది. తక్షణమే ఆయన్ను విధుల తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల నిర్వహణ విషయంలో గతంలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన్ను పక్కన పెట్టాలని తన ఆదేశాల్లో పేర్కొంది.

## వచ్చే సీజన్ నుంచి పంట బీమా

మొదటి పేజీ తరువాయి...

కుటుంబాల కోసం త్వరలో షెడ్యూల్ ప్రకటించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇస్తున్నామన్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కే అన్ని పంటలను కొనుగోలు చేస్తున్నప్పటికీ... ప్రస్తుతం 25 శాతం మాత్రమే తీసుకుంటుందని కేంద్రం చెప్పారు. పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాశామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, టీజీ సీడ్స్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, రైతు సంఘాల నేతలు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ, నల్లమల వెంకటేశ్వరరావు, లోకసాని పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు ఆదేశాల మేరకు
## గ్రూప్-1 మెయిన్స్

మొదటి పేజీ తరువాయి...

చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడిరచారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

**చలో సెక్రేటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు**
**బండి సంజయ్ అరెస్ట్, బిజెపి అఫీస్‌కు తరలింపు**

హైదరాబాద్ అక్టోబర్ 19 (నిఘా న్యూస్): గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేసిన ఎమ్మెల్యే




**ఉప్పల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 20 లక్షల 72 వేల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. హబ్సిగూడ, చిలుకానగర్, రామంతపూర్, మల్లాపూర్, ఉప్పల్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. సీఎంఆర్ పథకం పేదలకు వరం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, పసుల ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ బి.వి.చారి, కాలేరు జై నవీన్, సూరం శంకర్, బోసాని పవన్ కుమార్, మాస శేఖర్ చాంద్ పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్-చిలుకానగర్ రహదారి మూసివేత



**చిలుకా నగర్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ నుంచి చిలుకానగర్ వెళ్లే మార్గంలో బీరప్పగడ్డ కింది భాగాన అపోలో ఫార్మసీ సమీపంలో సీవరేజ్ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు బంద్ చేసినట్లు ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి తెలిపారు. వాహనదారులు దీనిని గమనించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు. సీవరేజ్ పనులు పూర్తయిన తర్వాత యథావిధిగా వాహనాలు వెళ్లేలా తగిన చర్యలు చేపడతామని వారు తెలిపారు. వాహనదారులు అసౌకర్యానికి గురికాకుండా వేరే మార్గాల ద్వారా పయనించాలని విజ్ఞప్తి చేశారు. శివరేజి పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడినట్టు ఆమెకు తెలిపారు. కావేరి నగర్ బ్రిడ్జి నుండి శ్రీనగర్ కాలనీ మీదుగా బీరప్ప గడ్డ మీదుగా వెళ్లాలని సూచించారు.

## బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించాలి

### నాచారం కార్పొరేటర్ శాంతి



**నాచారం, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ లో కొత్తగా కాప్రా సర్కిల్ కు ఈఈ గా వచ్చిన నాగేందర్, డిఈ రూప, స్రవంతితో కలిసి కార్పొరేటర్ శాంతి నాచారంలో పర్యటించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద భవాని నగర్ ప్రధాన రోడ్డులో ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో సుమారు 94 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన నూతన బ్రిడ్జి పనులను తక్షణమే ప్రారంభించాలని అలాగే అంబేద్కర్ నగర్ పోచమ్మ గుడి వద్ద సుమారు 54 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన నూతన బ్రిడ్జి పనులను కూడా ఒకే సమయంలో ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్, విఠల్ యాదవ్ రామకృష్ణమధుసూదన్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ సుగుణాకర్ రావు, కిష్టయ్య గణేష్, నర్సింగ్ రావు సుధాకర్ హరిప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. –

## పాఠశాలను సందర్శించిన బిజెపి నేతలు




**నారాయణపేట, అక్టోంబర్ 19 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామం లో మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా ఆహ్వానం మేరకు పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని పోయిన విద్యా సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ విద్యా సంవత్సరానికి కూడా విద్యా వాలంటీర్ ను ఇవ్వవలసినదిగా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు పిల్లలకు ప్లేట్లు గిన్నెలు గ్లాసులు కావాలని కోరగా త్వరలోనే ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా, పాఠశాల ఉపాధ్యాయులు బీజేపీ గ్రామ అధ్యక్షులు వెంకటేశ్ శ్రీనివాస్ రెడ్డి, అశోక్ యాదవ్ విజయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలు... సీఎస్ఆర్ నిధులను వెచ్చించాలి




- విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** దేశ ముఖచిత్రాన్ని మార్చగలిగేది విద్య మాత్రమేనని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను వెచ్చించాలని, ఒక్కో గ్రామాన్ని దత్తతకు తీసుకుని అన్నివిధాలా దన్నుగా నిలవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. హైసియా(హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్) అధ్యక్షులు ప్రశాంత్ నందెళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యా సదస్సు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సమానత్వ సాధనలో విద్య కీలకమని, హైదరాబాద్ లో తరహా విద్య మారు మూల పల్లెలోనూ ఉండాలన్నారు. తమ ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ఇందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని కోరారు. తమ ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తోందని వివరించారు. హైసియా ఆధ్వర్యంలో అచ్చంపేట, ఆదిలాబాద్, ములుగు, భద్రాచలం వంటి అటవీ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం ఆదర్శనీయం అన్నారు. అటవీ శాఖ అభ్యంతరం పెడితే కంటైనర్ దవాఖాన, కంటైనర్ పాఠశాలను ప్రారంభించామని గుర్తుచేశారు. ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్ ప్రసంగిస్తూ మారుమూల ప్రాంతాల్లో సామాజిక కట్టుబాట్లు విద్యాభివృద్ధికి అవరోధంగా నిలుస్తున్నాయని చెప్పారు. బాలికలను బడికి పంపించడం కంటే ఇంటి పనులు చేయించడానికే ప్రాధాన్యమిస్తున్నారు. ఈ సమావేశంలో మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి పాల్గొన్నారు.

# జీఓ-29ని ప్రభుత్వం రద్దు చేయాలి

- గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయండి
- రాజకీయాల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు
- బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు డా.అనూహ్య రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** గ్రూప్-1 అభ్యర్థుల రిజర్వేషన్లకు ఇబ్బందికరంగా ఉన్న జీఓ 29ను తక్షణం రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న వింత పోకడల కారణంగా అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సోమవారం ఓ పక్కన సుప్రీం కోర్టులో కేసు వాదనలు, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 పరీక్ష నిర్వహణ జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వానికి సూచించారు. గతంలో ఉన్న జీఓ-55ను అమలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. జీఓ-29 వలన లక్షలాది మంది విద్యార్థులు గ్రూప్-1 చదవలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇంకా మొద్దునిద్ర వీడకపోతే మరిన్ని ఉద్యమాలకు తాము పిలుపునివ్వాల్సి వస్తుందని అనూహ్య రెడ్డి హెచ్చరించారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక అధికారులు



**శ్రీకాకుళం, అక్టోబరు 19 (నిఘా న్యూస్):** తుఫాను ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలోని 11 తీర ప్రాంత మండలాలకు ప్రత్యేక పర్యవేక్షక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అదేశాలు జారీ చేశారు. వీరంతా ఆయా తీర ప్రాంత మండలాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేశారు. తీర ప్రాంత మండలాలైన రణస్థలానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, పి.కిరణ్ కుమార్ (ఫోన్ :8008803800), ఎచ్చర్లకు డ్వామా పీడీ, బి.సుధాకర్ రావు (ఫోన్:8790008399), శ్రీకాకుళం మండలానికి జిల్లా పంచాయతీ అధికారి, కే.భారతి సౌజన్య (8341493877), గారకు ఐసిడిఎస్ పీడి, బి.శాంతి శ్రీ (9440814582), పొలాకికి జిల్లా పరిషత్ సీఈవో, శ్రీధర్ రాజు రామన్ (9100997770), సంతబొమ్మాళికి జిల్లా పరిశ్రమల శాఖ, జనరల్ మేనేజర్ ఉమామహేశ్వర రావు (9866530885), వజ్రపు కొత్తూరుకు మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్, పివి.శ్రీనివాసరావు (9440716028), సోంపేటకు కార్మిక శాఖ సహాయ కమిషనర్, అజయ్ కార్తికేయ (9492555034), మందసకు పశుసంవర్ధక శాఖ పలాస సహాయ సంచాలకులు, పి చంద్రశేఖర్ (9492416700), కవిటికి ఉద్యాన శాఖాధికారి ఆర్వివి ప్రసాద్ (7995086758), ఇచ్ఛాపురం మండలానికి డ్వామా ఏపిడి సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి (6309998070)లను తుఫాను పర్యవేక్షక అధికారులుగా నియమించారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాగోల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండలానికి చెందిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. శనివారం నాగోల్ శుభం కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో నూతన కార్యాలయం, ఉప్పల్ ప్రభుత్వ స్కూల్ లో హైమాస్ట్ విద్యుత్ దీపాలు తప్పకుండా ఏర్పాటు చేస్తానని ఆయన చెప్పారు. ఉప్పల్ మండల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సమస్యలను దృష్టికి తీసుకోవాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల కొరత తీసేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారి రామ రావు, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధురా నగర్ లో ఓపెన్ జిమ్

### హబ్సిగూడ కార్పొరేటర్ చేతన



**హబ్సిగూడ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మధుర నగర్ పార్కును కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మధురా నగర్ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని పరిశీలించారు. జిమ్ పరికరాలు స్థలానికి అనుగుణంగా అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. నాసిరకం పరికరాలు కాకుండా నాణ్యమైన పరికరాలు అమర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వెంకటరెడ్డి నగర్ లోని వీధి నెంబర్ 8, 9, లలో కొత్త రోడ్డు వేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు దృష్టికి వెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. నాగమణి, ఏ.ఈ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ పోటీలు ప్రారంభం

### జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** రాజమహేంద్రవరం సంపత్ నగరంలో గల రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నందు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన 68 వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఎస్బిఎఫ్ అండ్ షూటింగ్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని అలాగే ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మరింత తోడ్పడతాయని ఈ సందర్భంగా తెలియజేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. అనంతరం క్రీడా జ్యోతిని చేతపట్టి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించడం జరిగింది. స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పాఠశాల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో వేగం పెంచాలి

### బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్



**మనోహరాబాద్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** శంషాబాద్ లో జరిగిన సభ్యత్వ నమోదు రివ్యూ మీటింగ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ లను మనోహరాబాద్ మండల కాల్లకల్ బిజెపి నాయకులు తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ద్వారా ప్రత్యేక సూచనలను తెలుసుకోవడం జరిగింది. ఈ రివ్యూ మీటింగ్ లో వారికి ప్రత్యేకంగా సూచిస్తూ భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదులను చెయ్యాలని, సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ కు జాతీయ బిజెపి నాయకుడు సునీల్ భన్సిల్ సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉపాధ్యాయులకు అవగాహన



**తూప్రాన్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి జయ చంద్రారెడ్డి శనివారం గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సమావేశపరిచి ఎమ్మెల్సీ ఎన్నికలకు నిర్వహించే క్రమంలో ఉపాధ్యాయులతో పలు సూచనలను తెలిపారు. పాఠశాల, స్కూల్ సిబ్బందికి ఆర్డీవో శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పించారు.

## విశేషాలంకారంతో స్వామి వారి దర్శనం



**గోకవరం, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిని శనివారం మేలుకొలుపు, సహస్రనామార్చన, విశేషాలంకారణముతో స్వామి దర్శనం అనంతరం పల్లకి సేవ, పంచ హారతుల కార్యక్రమం జరిగింది. స్వామి సన్నిధిని అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు రెండు వేల మంది భక్తులు దర్శించుకోవడం జరిగినది. అనంతరం భక్తులందరికీ తంటికొండ ఆర్యవైశ్య సంఘం వారిచే మజ్జిగ పంపిణీ జరిగింది. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగిందని మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, కార్యనిర్వాహణాధికారి వడ్డాది సత్యనారాయణ తెలిపారు.

## రహదారి మరమ్మతులు చేపట్టండి: సిపిఎం



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** బోయిన్పల్లి మండలం కొదురుపాక గ్రామం నుంచి విలాసాగరకు వెళ్లే రెండు గ్రామాల మధ్యలో ఉన్న రోడ్డు, గత వాన కాలంలో కల్వర్టు సమీపాన మట్టి కొట్టుక పోవడం వల్ల రోడ్డు పక్కన పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడడం వల్ల ద్విచక్ర వాహనదారులకు, మరి పెద్ద వాహనాలకు ప్రమాదకరంగా ఏర్పడినందున అధికార యంత్రాంగం మేల్కొని ప్రమాదాలు జరగకముందే, ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న రోడ్లను మొరంతో నింపి మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగానికి, బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ,ప్రజల పక్షాన ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని సిపిఎం నేత శ్రీధర్ అన్నారు.

## మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం




**ఉప్పల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ నుండి చిల్కానగర్ వెళ్లే దారి శ్రీనగర్ కాలనీ చౌరస్తాలో పొంగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారానికి పనులు ప్రారంభం అయ్యాయి. శనివారం పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్, వాటర్ వర్క్స్ అధికారులను సమన్వయం చేసి డ్రైనేజీని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి వెంటనే పనులను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ. ఈ. హరిలాల్, ట్రాఫిక్ సీఐ లక్ష్మి మాధవి కురుమసంఘం అధ్యక్షులు ఐలయ్య యాదయ్య, రామ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి రాజు నాగరాజ్ సుదీర్ వంజరి ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రం, కరే శ్రీనివాస్, హరి బాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశం




**వరంగల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం, ధర్మారంలోని బిజెపి కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి బైరి మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ నమోదు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, పిఠాపురం ఏకాంతం గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జిల్లా, నియోజకవర్గ ఇన్చార్జిలు, సహ ఇన్చార్జి లు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, పలు డివిజన్, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సన్మానం



**వరంగల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** డీఎస్సీ 2024 ద్వారా వరంగల్ జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యంలో ఉపాధ్యాయులుగా నియమితులైన ఉపాధ్యాయి ని, ఉపాధ్యాయులకు గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జిటిఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్వాడలో శనివారం అభినందన సన్మానం నిర్వహించి వారికి సంఘ నియమ నిబంధనలు సర్వీస్ రూల్స్ గూర్చి తెలిపారు. యూనియన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, గౌరవ అధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్ రావు, మామిడాల రాజేంద్రం, టయ్యాల శ్రిదరా చార్యులు జిల్లా మరియు మండల బాధ్యులు అకోజు కిరణ్ కే.బిక్ష పతి అశోక్ కే.రాజు నవీన్ రాజేందర్ ఎస్.రాజు ఉపేందర్ రవి చందర్, ఉమ స్వాతి, ప్రసన్న లక్ష్మి, పాల్గొని నూతన ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశనం చేశారు.

# ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన

- లబ్ధిదారులకు శత శాతం అందజేయాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, అక్టోబరు 19 (నిఘా న్యూస్):** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలు లబ్ధిదారులకు శతశాతం అందజేసేలా ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన జిల్లా స్థాయి కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలు లబ్ధిదారులకు శతశాతం అందజేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ ఉపసంచాలకు శ్రీనివాస రావు ప్రధాన మంత్రి మత్స్య సంరక్షణా యోజన పదకం క్రింద 2022-23 చేపట్టిన పనులు లబ్ధిదారులకు అందజేసిన పథకాలు తదితర వివరాలు వివరించారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే ట్రాన్స్పాండర్స్ శత శాతం రాయితీపై మంజూరు చేయడం జరుగుతుందని. అందుకు సంబంధించి 48 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. డెవలప్మెంట్ అఫ్ క్లైమేట్ రెసిలియంట్ కోస్టల్ ఫిషర్మెన్ గ్రామాల క్రింద జిల్లాలో 3 గ్రామాల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలు గ్రామ పెద్దలతో సంప్రదించి తయారు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ శ్రీధర్ రాజు, ఎల్.డి.ఎం/సూర్య కిరణ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ఎఫ్డిఓలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో అలయ్ బలయ్

### నేతలందరినీ ఒకే వైదిక పైకి తెచ్చిన జీవన్ గౌడ్



**అంబర్ పేట, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జీవన్ గౌడ్ ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం శనివారం పెద్ద ఎత్తున జరిగింది. దసరా సందర్భంగా అంబర్ పేట బురుజుగల్లీలోని గౌడ సంఘం లో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని రాజకీయ పార్టీల నేతలను ఒక తాటిపై తెచ్చిన జీవన్ గౌడ్ ను అందరు అభినందించారు. ఈ అలై బలై కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ, మాజీ కార్పొరేటర్ లు పద్మావతి రెడ్డి, దిడ్డి రాంబాబు, పులి జగన్, పార్టీల నాయకులు గరిగంటి రమేష్,బీసీ కమిషన్ మాజీ మెంబర్ కిషోర్ గౌడ్, దేవర్పుల శ్రీకాంత్, బిల్డర్ ప్రవీణ్, విజితా రెడ్డి, గుంద్రతి శారద గౌడ్, కే.మురళీకృష్ణ, కత్తుల సుదర్శన్, బుచ్చి రెడ్డి, సుదర్శన్,నర్సింగ్ రావు, అచ్చిని రమేష్, మల్లేష్ జీ తదితరులు పాల్గొన్నారు. తన ఆహ్వానాన్ని అందుకొని అలై బలై కార్యక్రమానికి హాజరైన నేతలకు జీవన్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు కుటుంబాలకు భద్రత చెక్కులు అందజేత




**కరీంనగర్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ నందు విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు భద్రత చెక్కులను శనివారం అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మినారాయణ అందజేసారు. సీసీఆర్బి నందు విధులు నిర్వహిస్తున్న కె.లింగారెడ్డి గుండెపోటుతో మరణించగా, భద్రత విభాగం నుండి మంజూరైనా, 16 లక్షల రూపాయల చెక్కును వారి భార్య కు, ఏ.ఆర్. విభాగంనందు విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణంగా మృతిచెందిన హెడ్ కాన్స్టేబుల్ ఎం.శ్రీనివాస్ కి భద్రత విభాగం నుండి మంజూరైన 8 లక్షల రూపాయల చెక్కును వారి భార్య కు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందిన కానిస్టేబుల్ టి.కుమారస్వామి ఎక్స్గ్రేషియా భద్రత చెక్కు 8 లక్షల రూపాయలను వారి భార్యకు అందజేశారు. ఈ చెక్కులు అందజేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీతో పాటు సీపీవో జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్ నాయక్ భార్య తులసి పక్షవాతంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కంటెస్టెంట్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి రామచంద్రనాయక్ తో మాట్లాడుతూ తన భార్య చికిత్సకు కావలసిన ఎటువంటి సహాయాన్నయినా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా పార్టీకి అంకిత భావంతో పని చేసే ప్రతి కార్యకర్తకి ఎటువంటి ఆపద వచ్చిన తాను ముందుంటూ ఎల్లప్పుడూ వారి బాగోగులు చూసుకుంటానని పార్టీకి అంకిత భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించే విషయంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ మల్లికార్జున్ నగర్ నాయకులు అశోక్ చారి, ఉపేందర్, సుందర్, సంతోష్, ఓర్సు పెంటయ్య, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, ఉద్యమ, యువత, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కోటి విరాళం

- అయ్యప్ప స్వాములందరికీ 41 రోజులు బిక్ష
- విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవని, అమ్మవారి ప్రతి కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారికి తను15 లక్షల రూపాయలు కమిటీ వారికి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, దా వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్, దేవి చౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల ధర్నా




**హైదరాబాద్, అక్టోబర్ 19(నిఘా న్యూస్):** అఖిల భారత బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాకార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు వర్కింగ్ ఉద్యోగులతో సమానంగా వారి జీత భత్యాలు పెంచినపుడల్లా పింఛన్ ను పెంచాలని డిమాండ్ చేశారు. కమ్యూటెడ్ పింఛన్ పదేండ్ల తరువాత రిస్టోర్ చేయాలని, విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య భీమా బ్యాంకులే కట్టాలని కోరారు. అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల సమాఖ్యతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ధర్నాలో సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ అఫ్ హైదరాబాద్, దేనా బ్యాంక్, యూనియన్ బాంక్ అఫ్ ఇండియా, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లా ప్రతినిధులు డాక్టర్ అనంత కృష్ణారావు, మధుసూదన్ రావు,రోహిణి రావు, ఉప్పు సుధాకర్ మురళి సూర్యనారాయణ మూర్తి సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పెద్ద చెరువులో యువకుడి శవం



**తూప్రాన్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువులో మాసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లి గ్రామనికి చెందిన బందెల దాసు (40) మృతి చెందిన శవం శనివారం లభ్యమయ్యింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చెట్లతిమ్మాయిపల్లి బందెల దాసు 10 రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాక పోవడంతో ఇతని తల్లిదండ్రులు సమీప బంధువులను ఆరా తీయడం జరిగింది. కానీ జాడ తెలియ రాలేదు. ఇతని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చెరువులో ఒకవ్యక్తి శవం ఉన్నదని తెలుసుకున్న తూప్రాన్ పోలీసులు శనివారం వీరి కుటుంబానికి సమాచారం ఇవ్వడంతో గ్రామంలోని పెద్దలు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. అనంతరం చెరువు ప్రాంతానికి వెళ్లి చెరువులో ఉన్న శవాన్ని జాలరులు బోటుల సహాయంతో బయటికి తీశారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన వైష్ణవి



**వరంగల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాల నుండి హిమచల్ ప్రదేశ్ లో 49వ జాతీయ స్థాయి యోగా పోటీలకు మహత్మ జ్యోతిభా పూలే బిసి గురుకుల పాఠశాలలో పదవతరగతి చదువుతున్న వైష్ణవి జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైయిందని శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ కె.అంజిరెడ్డి తెలిపారు. సెప్టంబర్ నెలలో హైదారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో గ్రేటర్ వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఉర్సుగుట్ట మహత్మ జ్యోతిభా పూలె పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.వైష్ణవి అండర్ 12-14 విభాగంలో తృతీయ స్థాయి బహుమతి గెలుచుకొని జాతీయ స్థాయి యోగా పోటీకి ఎంపిక అయ్యారని అన్నారు. అక్టొబర్ 24 నుండి 27 వరకు యోగా పెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో హిమచల్ ప్రదేశ్ లో జరుగుతున్న పోటీలకు వెళ్ళుతున్న వైష్ణవిని గురుకుల పాఠశాలల ఆర్ సి ఒ రాజ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి పిఈటీ కోట రజిత,పిడి మానస ఉపాధ్యయ బృందం యోగా క్రిడాకారిణి వైష్ణవిని అభినందించారు.

## చికిత్స కోసం సాయం



**కారేపల్లి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని యాదవ బజార్ కు చెందిన రాబోత్ కుమార్ కొంతకాలంగా కిడ్నీ, మోకాళ్ల నొప్పుల వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. అతను నిరుపేద కావడంతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ బుధవారం కుమార్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుమార్ కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి, బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్నారనీ, తన వైద్య ఖర్చులకు నగదు సాయం అందించిన గౌసుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలిక రమేష్ ఖలీల్ ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ బాలిక కోటయ్య లాలయ్య సత్యం రోబో తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ రెడ్డిని ఆశీర్వదించిన శబరి ప్రధాన అర్చకులు



**మల్లాపూర్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం దేవాలయంలో ప్రధాన పూజారి శ్రీ శ్రీ శ్రీ పి ఎన్ మహేష్ నంబూత్రి, మాలికాపురోత్తమ దేవి ఆలయ ప్రధాన అర్చకులు వేరు శాంతి సునీల్ నంబూద్రి దివ్యమైన ఆశీస్సులతో వారు సతీష్ రెడ్డిని సన్మానం చేసి దీవించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయ ప్రధాన ఉపాసకులు వేద పండితులు బ్రహ్మశ్రీ వేణుమాధవ్ శర్మ, గురుస్వామి బాలానగర్ గనుసాల జంగయ్య గురు స్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

- కంప్యూటర్లను విరాళంగా అందజేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్
- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** నారాయణ ఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం కృష్ణ పాడిశెట్టి స్థాపించిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో అడగగానే మూడు (3) పాఠశాలలకు అవసరమైన కంప్యూటర్‌ల్యాబ్‌లను అందించినందుకు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు గాను నారాయణఖేడ్ నియోజకవర్గానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణ పాడి శెట్టికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేసి పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడుతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి ఫణి కుమార్ అమూల్య రెడ్డి, బ్రైట్ సైడ్ ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ కోరుకొండ, సూర్య జిడ్డు, అభిలాష్ పెరుమాండ్లు, వంశీ కంచం, ఈశ్వర్ పినిగళ్ళ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, వివేకానంద, హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**ఐఎస్ సదన్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఐ ఎస్ సదన్ పరిధిలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని బిజెపి కార్పొరేటర్ జంగం శ్వేతా రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. పనులను త్వరగా ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**వేములవాడ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇటీవల బదిలీపైన వెళ్లిన ఉపాధ్యాయులకు బొల్లారం గ్రామ ప్రజలు సన్మానం చేసి శాలువాతో సత్కారించి, రాజన్న చిత్రపటాన్ని అందించారు.గత 12 సంవత్సరాలుగా విద్యను అందించి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులను మరచిపోలేనిదని కొనియాడారు. విద్యనే కాకుండా ప్రజలతో ఒకే ఊరి లాగా మమేకమై బదిలీపై వెళ్లడంతో బాధగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మురుగం శ్రీలత,అనిల్ మాజీ సర్పంచ్ మల్లేశం,గోవర్ధన్, ఎస్ఎంసి చైర్మన్ రజిత, పర్శురామ్, గౌతమ్, మహేందర్,కంకణాల రాజు బాబు అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. –

# గ్రామాలలో బ్యాంకులు ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల, వేములవాడ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ చేసే దిశగా మన జిల్లాలో ఉన్న రుద్రంగి,మల్యాల,నిజామాబాద్ గ్రామంలో నూతన బ్యాంక్ లు అవకాశం మేరకు ఏర్పాటు చేయాలని రుద్రంగిలో కెనరా బ్యాంక్, మల్యాల లో యు బి ఐ, నిజామాబాద్ ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించగా,దానికి బ్యాంకర్లు సుముఖత వ్యక్తం చేసి వారి హెడ్ ఆఫీస్ పర్మిషన్ తీసుకొని త్వరలో బ్యాంకులు ప్రారంభిస్తామని తెలిపారు.

# దేవాలయాలపై దాడుల పట్ల విహెచ్ పి నిరసన

**విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గడప కిశోర్**

**వేములవాడ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** హిందూ దేవాలయాలు, పండుగలపై దాడులు నిరోధించుటకై కఠినమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందు పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గడప కిశోర్ డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఇటీవల కాలంలో మతోన్మాద శక్తులు హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు చేస్తూ ఆలయాలను, మూల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పండుగలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. దేవాలయాలపై హిందూ విశ్వాసాలపై జరుగుతున్న ఈ దాడులపై యావత్ హిందూ సమాజం ఆవేదన, ఆక్రోశం చెందుతుందని ఒక ప్రణాళికా బద్ధంగా మతోన్మాదులు దాడులు జరుపుతుంటే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించక పోవడం గమనిస్తే హిందువుల విశ్వాసాలను గౌరవించడంలో ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో తెలుస్తుంది. దేవాలయాలపై, పండుగల పై దాడి జరిగిన ప్రతిసారి ఇది పిచ్చివాళ్ళు చేసిన పని అంటూ పోలీసులు తప్పుడు కథలు చెప్పడం హేయమైనపని, ఇలాంటి చర్యలు తీవ్రవాద చర్యలను పరోక్షంగా కప్పిపుచ్చుతూ వాళ్ళను మరిన్ని దాడులకు ప్రేరేపించేవిగా ఉంటున్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విహెచ్ పి డిమాండ్ చేస్తుంది.



తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా హిందూ దేవాలయాలు, పండుగల పై జరిగిన అన్ని దాడులపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపి, దోషులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. హిందూ దేవాలయాల వద్ద పోలీస్ పికిటింగ్ లు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలి. కోచింగ్ సెంటర్లు, పర్సనాలిటి డెవలప్ మెంట్ కోర్సుల పేరుతో రాష్ట్రంలో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటిపై వెంటనే చర్యలు చేపట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా మసీద్ లు, మదర్సాలలో అనుమానిత వ్యక్తులు ఉంటున్నట్లు వస్తున్న సమాచారంపై విచారణ జరిపి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలి. తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా చొరబడి నివాసముంటున్న విదేశీ రొహింగియా ముస్లీంలు, బంగ్లాదేశీ ముస్లీంలను వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేయాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా మత కలహాలు సృష్టించి, అశాంతి లేవనెత్తి హిందువులే లక్ష్యంగా దాడులకు పాల్పడాలనే కుట్రలు పాల్పడుతున్న మతోన్మాద ఉగ్రవాద కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణిచివేయాలి. ఇలాంటి దేశ వ్యతిరేక సంస్థలకు వివిధ రకాల ముసుగులలో కొమ్ముకాస్తున్న సంస్థలపై కూడా నిషేధం విధించాలి అని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ తెలంగాణా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై హిందూ సమాజం తీవ్ర ఆక్రోశం వ్యక్తం చేస్తుంది, వెంటనే ప్రభుత్వం తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. వినతి పత్రాన్ని తసిల్దార్ కు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల రాములు గౌడ్, నగర కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్ రాజేందర్, శ్రీనివాస్ నరసయ్య పాల్గొన్నారు.

# నవంబరు ఆరు వరకు ఉపాధ్యాయ ఓటర్ల నమోదు

**శ్రీకాకుళం, అక్టోబరు 19 (నిఘా న్యూస్):** ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులందరూ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి సెప్టెంబర్ 30వ తేదీన నోటిఫికేషన్ వెలువడిందని, అదే రోజు నుంచి ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. అయితే నవంబరు 6వ తేదీన ఓటర్ గా నమోదుకు చివరి తేదీగా నిర్ణయించామని స్పష్టం చేశారు.



నవంబరు 23న ఇందుకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లిష్ అవుతుందని, 23 నుంచి డిసెంబరు తొమ్మిదో తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 29వ తేదీకి ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గడువు ముగుస్తుందని, ఈ నేపథ్యంలో సంబంధిత ఓటర్ల జాబితా రూపకల్పనపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు. అర్హులైన ఉపాధ్యాయులు ఆయా జిల్లాల పరిధిలో నియమించిన అధికారుల వద్ద గానీ, ఆన్‌లైన్ విధానంలో గానీ ఫారం–19 సమర్పించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు సెకండరీ స్థాయి నుండి (ఆరో తరగతికి పైబడి) పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అర్హులేనని స్పష్టం చేశారు. పార్ట్ టైమ్ విధానంలో పనిచేసే వారు అర్హులు కారని అన్నారు. ఓటు నమోదులో భాగంగా స్వీయ ధ్రువీకరణ పత్రంతో పాటు సంబంధిత సంస్థ హెచ్ఓడి నుంచి సర్టిఫికేట్ తీసుకొని సమర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వీటితోపాటు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కౌంటర్ సైన్ చేసిన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కళాశాల స్థాయిల్లో పనిచేసే వారు సంబంధిత ఆర్‌జెడిల కౌంటర్ సైన్‌తో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. యూనివర్శిటీ స్థాయిలో పనిచేసేవారు విసి నియమించిన అర్హత గల అధికారుల నుంచి కౌంటర్ సైన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గత ఆరేళ్లలో సెకండరీ స్థాయికి మించిన ఏ విద్యాసంస్థలో అయినా మూడేళ్లకు తగ్గకుండా పనిచేసిన ఉపాధ్యాయులు అర్హులన్నారు. వారంతా నవంబరు 6వ తేదీ లోగా ఫారం–19 సమర్పించటం ద్వారా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. గతంలో ఓటు ఉన్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, పాత ఓటు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు.

# కేసుల్లో శిక్షణ శాతం పెరగాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** పిర్యాదు స్వీకరణ నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి కోర్టులలో శిక్షలు పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. అన్నారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కెసుల్లో శిక్షల శాతం పెంచాలని,పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక చోరవతో కేసుల్లో పురోగతి సాధిస్తూ, కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలని ఆయన కోరారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్బెయిలబుల్ వారెంట్లను నిందితులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.జిల్లాలో హిస్టరీ,రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించా లన్నారు. గ్రామాల్లో,పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలను, వ్యాపారస్థులకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, అక్రమ కార్యకలాపాలు అయిన గంజాయి, గుట్కా,ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, పి డి ఎస్,రైస్,వాటిపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. మీకోసం ప్రోగ్రాంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ రోడ్ ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్,సైబర్ నేరాలు,షీ టీమ్ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐ కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, ఆర్.ఐ.లు యదగిరి, మధుకర్, రమేష్,ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# రవీంద్ర సింగ్ గెలుపు కోరుతూ విద్యార్థుల పాదయాత్ర




**శాతవాహన విద్యార్థి జేఏసి**

**కరీంనగర్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కరీంనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి వారి ఆలయం వరకు శాతవాహన స్టూడెంట్ జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం జరిగింది.ఈ పాదయాత్ర ను వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుడు కెమసారం తిరుపతి, సర్దార్ సోహాన్ సింగ్‌లు వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ సర్దార్ రవీందర్ సింగ్ గెలుపుకొసం కరీంనగర్ లోని వేంకటేశ్వర స్వామివారి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి ఆలయం వరకు తెలంగాణ లోని నాలుగు యూనివర్సిటీల విద్యార్థులు ఈ పాదయాత్ర చేపట్టారు. సర్దార్ రవీందర్ సింగ్ గతంలో కరీంనగర్ మేయర్‌గా నగర అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ, ఒక్క రూపాయికే అంతక్రియలు, ఒక్క రూపాయికే ఇంటింటికి మంచినీళ్ళ నల్ల, రూపాయికే న్యాప్కిన్స్, పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి ప్రసాదం, రూపాయితో వివిధ పథకాల సృష్టికర్తగా పేరు తెచ్చుకున్నారని వారిని మనం ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే ఈ నియోజకవర్గం పరిధిలో ఉన్న పట్టభద్రులకు ఒకే ఒక్క రూపాయితో హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రజా వ్యతిరేక విధానలతో నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని అలంటి సమయంలో ఇప్పుడు ఈ పట్టభద్రులు నియోజకవర్గం నుండి ప్రశ్నించే గొంతుకగా సర్దార్ రవీందర్ సింగ్ గెలిపించుకుంటే ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా ప్రభుత్వంతో నిరుద్యోగుల, పట్టభద్రులు సమస్యల మీద పోరాటం చేస్తాడని వారు అన్నారు. పట్టభద్రులందరూ ఓట్లు నమోదు చేసుకుని సర్దార్ రవీందర్ సింగ్ కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి కోరుతూ మా పాదయాత్ర సాగుందని వారు అన్నారు. ఈ పాదయాత్రలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తవుటు మురళి, గొట్టం మహేష్, పొన్నం అనీల్ గౌడ్ కొత్తకొండ శ్రావణ్, రాము, యూనివర్సిటీల జేఏసీ నాయకులు అరుణ్ కుమార్, సత్యనారాయణ, రాము యాదవ్, నైతే మహేష్, బండ అశోక్, భారతం అఖిల్, బోద కుంటి రమేష్, గడ్డమీద రాజశేఖర్,సాయినాయక్, తాళ్ల రాకేష్, ములకల విజయ్, శివ పవన్, సుధీర్, వంశీ, అనిల్, శ్రీకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మలక్ పేట, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడిందని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బీన్ అబ్దుల్లా బాలల అన్నారు. శనివారం మలక్ పేట్ కు చెందిన పలువురికి మంజూరైన సీఎం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఇవన్నీ పొక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను పొందవచ్చని అన్నారు.

# సాఫ్ట్ బాల్ పోటీలలో పత్తిపాక విద్యార్థుల ప్రతిభ



**ధర్మపురి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని పత్తిపాక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. గత మాసంలో సిరిసిల్ల జిల్లాలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో 9వ తరగతికి చెందిన కే.రిషి,ఎం. ఆర్యన్ ఆటలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందున విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.పి నరేందర్ రావు,ఫిజికల్ డైరెక్టర్ గౌతమ్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ముందుండాలని విద్యార్థులను కోరారు.

# ప్రశంసా పత్రాన్ని ఎస్ఐ కి అందజేసిన ఎస్పీ



**పెబ్బేరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా సేవలందించిన నేపథ్యంలో శనివారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్, ఎస్ఐకి ప్రశంసా పత్రంతో పాటు రివార్డులు అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నా సేవలు గుర్తించి ఇట్టి ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# కుత్బుల్లాపూర్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుత్బుల్లపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా కొంద్ర ఎల్లమయ్య, డైరెక్టర్ లు గా ఎస్.శ్రీకాంత్ రెడ్డి, బి.లావణ్య గౌడ్, మబు కృష్ణ, బి.దేవేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి కౌన్సిలర్ లు పసుల రాజేందర్ ,దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి, చెవుల హరిశంకర్ సిద్దంకి కృష్ణారెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనా రెడ్డి, వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బీమగోని భాస్కర్ గౌడ్, నాయకులు జగన్, నర్సింగ్, నాగార్జున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆధ్వర్యంలో అంబర్ పేట మహంకాళి టెంపుల్ ఎదురుగా మహమ్మద్ సద్దాం ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్. *-అంబర్ పేట్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):*

# హిందూ భక్తులపై లాఠీచార్జి దారుణం

- గుడులు కూల్చే వారిని వదిలేసి అమాయక హిందువులపై దాడులు
- వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్ కుమార్



వరంగల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్): సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడి పై దాడికి నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ చౌరస్తాలో దేవాలయంపై దాడి చేసిన మతోన్మాది దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ ఉమ్మడి జిల్లా విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడి అలాగే రాష్ట్ర వ్యాప్తంగా హిందువుల దేవాలయాలలో ప్రవేశించి హిందువులు పరమ పవిత్రంగా పూజించే దేవీ దేవతా మూర్తులను పగలగొట్టడం, విరగొట్టడం, శిరచ్ఛేదనం చేసేటువంటి వ్యక్తులను ఉరితీయాలని డిమాండ్ చేయడం జరిగింది. హనుమకొండ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం అనంతరం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని దేవాలయాలను రక్షించాలని, దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. శనివారం సికింద్రాబాద్ లో శాంతియుత నిరసన ప్రదర్శన చేసే హిందువులపై లాఠీచార్జ్ చేయడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుంది. హిందువుల దేవాలయాలను కూలగొట్టే వ్యక్తులను వదిలిపెట్టి చట్టాలను రాజ్యాంగాన్ని పోలీసులను గౌరవించే అమాయక హిందువులపై పోలీస్ లాఠీ ఛార్జ్ చేయడం ఇది ముమ్మాటికి హేయమైన చర్యగా విశ్వహిందూ పరిషత్ భావిస్తుంది. లాఠీ చార్జ్ చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహా నగర అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, సహకార దర్శి ఏడెల్లి సందీప్ రెడ్డి, బజరంగ్ దళ్ వరంగల్ మహానగర్ సంయోజక్ కొల్లూరి ఆదిత్య సాయి, విశ్వవిద్యాలయ ప్రఖండ కార్యదర్శి కనుకుంట్ల వెంకటేశ్వర్లు, ధర్మాచార్య ప్రముఖ్ గూడూరు రాకేష్, గన్ను రామానుజం, వలస అశోక్, నాగపురి వెంకటేష్, తారక్, రాజ్ కుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన కొప్పుల



**ధర్మపురి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. గోపాల్ రావు పేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆరెల్లి రాజేశం కుటుంబాన్ని, బొట్లవనపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు సిరికొండ మల్లేషం తండ్రి రాజం గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. వారి వెంట మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు రెడపాక శ్రీనివాస్, సంధనవేని కొమురయ్య, దేవి నలినీకాంత్,సుంచు మల్లేశం, కూరపాటి శ్రీనివాస్, జనగామ అంజయ్య,కొండ్ర రాజేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు..ఈ నెల 31 వరకు గడువు పెంపు

**రాయచోటి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ ప్రవేశాలకు ఈ నెల 31 వ తేదీతో గడువు ముగుస్తుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి,ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓపెన్ స్కూల్స్ లో ప్రవేశాలకు గడువు పెంచాలంటూ అన్ని వర్గాల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ నాగేశ్వరరావు స్పందించి ముగిసిన గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించాలని తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 25 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.రూ. 200 లు అపరాధ రుసుముతో ఈ నెల 26 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని,ఈ నెల 30,31 తేదీలలో రూ. 500 లు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు. ఈ నెల 31వ తేదీ తర్వాత ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఓపెన్ స్కూల్స్ ప్రవేశాలకు గడువు పెంచడం జరగదన్నారు.ఓపెన్ స్కూల్స్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో ప్రవేశం పొందాలనుకునే వారు సమీపంలో ఓపెన్ స్కూల్స్ అధ్యయన కేంద్రం ద్వారా గాని,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా గాని,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా గాని సంప్రదించి ప్రవేశం పొందవచ్చునని వారు తెలియజేశారు.



## పరీక్షల కోసం.. ఐడి కార్డ్స్ అందజేత



**వలిగొండ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పట్టణ కేంద్రానికి చెందిన ముస్తఫా చికెన్ సెంటర్ యజమాని ఎండి దస్తగిరి పదివేల రూపాయలు విలువగల పరీక్ష ప్యాడ్లను శనివారం అందజేశారు. అదే విధంగా ఇతర దాతలు సుమారుగా 25 వేల రూపాయల వేయంతో ప్రోగ్రెస్ కార్డ్స్ టై బెల్ట్స్ ఐడి కార్డ్స్ లు అందజేశారు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా రావడం నేనే నిదర్శనమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి పాఠశాల కు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి నాగెల్లి వలి మనం యూత్ అసోసియేషన్ సభ్యులు బత్తిని నగేష్ గౌడ్ బత్తిని అరుణ్ కుమార్ గౌడ్ బుగ్గ ఉదయ్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి విగ్రహా ప్రతిష్ఠకు భూమి పూజ




**పెబ్బేరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎం.గోవిందరాజు శనివారం భూమి పూజ చేశారు.ప్రతి మూడవ శనివారం పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్స్ ను పరిశీలించడానికి పర్యటిస్తున్న ఆయన యాపర్లకు చేరుకొని అక్కడి హై స్కూల్ లో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ.ఓ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడంలో తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తున్నామని వివరించారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. యాపర్ల హై స్కూల్ ను దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న దాతలు నరేందర్ రెడ్డి ఆయన కుమారుడు శ్రీహరి రెడ్డిని అభినందించారు.గ్రామీణ స్థాయి పాఠశాలలను తీర్చి దిద్దడంలో అక్కడి ప్రజల సహకారం ఉండాలని డి ఈ ఓ గోవిందరాజు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు రెగ్యులర్ గా విద్యార్థుల పాఠశాలకు పంపించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పలుస శంకర్ గౌడ్, కాంప్లెక్ హెచ్ ఎం నరసింహా రావు,ఉపాధ్యాయులు వెంకటేశ్, మెయినోద్దిన్, ఈశ్వర్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్ శర్మ, స్వరాజ్యం బాబు రెడ్డి, చైర్మన్ జయమ్మ ఉపాధ్యాయులు బాలమ్మ, ఇందిర, రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా.. నిరోధానికి ప్రజలు సహకరించాలి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** మానవ అక్రమ రవాణాలో ప్రజలు సహకారం అందించాలని ఏఎస్పై రాజా రమని పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలనలో భాగంగా విజయ్ కుమార్ సర్కిల్ నుండి శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలే కాకుండా బాలికలు, పురుషులు కూడా అక్రమ రవాణా జరుగుతున్నదని వాటిని అరికట్టడంలో పోలీస్ శాఖ అద్భుతంగా పని చేస్తున్నదని తెలిపారు. అలాగే మానవ అక్రమ రవాణా విషయం తెలిసిన వారు కచ్చితంగా వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లో నిర్భయంగా తెలుపాలని అన్నారు. అలాగే ఆదరణ స్వచ్ఛంద సేవ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలన గురించి ప్రపంచవ్యాప్తంగా 120 చోట్ల ఆస్ట్రేలియాలోని ఏ1 ఎన్జీవో వారి సహకారంతో ప్రపంచవ్యాప్తంగా మానవ అక్రమ రవాణా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అలాగే పొద్దుటూరులోని వలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమ నిర్వాహనకు కడప జిల్లా ఎస్పి, పొద్దుటూరు డి.ఎస్.పి పొద్దుటూరులోని పోలీస్ సిబ్బంది సహకరించారని, వారికి స్వచ్ఛంద సేవా సంస్థల తరుపున అలాగే ఏ1 ఎన్జీవో తరపున వారికి ధన్యవ్వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు లోని మహిళా కానిస్టేబుళ్లు స్నేహ సమితి అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి, కృపా ఫౌండేషన్ నిర్వాహకురాలు సంధ్య , ఎ. న్.జి.ఓ ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైద్యంపై దృష్టి ప సారించని ప్రభుత్వం

### ఇబ్బందులు పడుతున్న రోగులు



**ముస్తాబాద్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధపాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ అన్నారు. ముస్తాబాద్ మండలం (పోతుగల్) ప్రభుత్వ ధవాఖానను బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను వారు పరిశీలించారు. రోగుల నుంచి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో ఉన్న మందుల వివరాలు ఫార్మసిస్టను అడిగి తెలుసుకున్నారు. కనీసం బిపి, షుగర్, దగ్గు టానీకు, ఆయింట్మెంట్లు కూడా లేని దయనీయ తమ దృష్టికి వచ్చిందని మండల వైద్యాధికారిణి డాక్టర్ గీతాంజలి కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ముగ్గరు స్టాఫ్ నర్సులు ఉండాల్సిన ఈ ఆసుపత్రిలో ఒక్క స్టాఫ్ నర్సు ఉండటమేంటని ప్రశ్నించారు. గత మార్చి నుండి ఒక్క ప్రసవం కూడా దవాఖానలో జరగకపోవడం ఇది పేదల పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిశేఖర్, కిట్టు, బాధవేణి మహేష్, యండి.జహంగీర్, నరేంద్రచారి, బండ గణేష్, ఈస ప్రశాంత్, బండారి అనిల్ తదితరులున్నారు.

## దేవదాయ శాఖ ఏసీని సన్మానించిన సిబ్బంది



**కారేపల్లి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల ఉసిరి కాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.సునిత అమర్నాథ్ దంపతులు శనివారం సందర్శించారు. వీరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా సందర్భంగా జరిగిన జాతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, సాయిరాం శర్మ, అధికారులు పగడాల మోహన్‌కృష్ణ, మూడు మోహన్ చౌహన్, పర్సా లలిత్‌సాయి ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**వైరా, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిని జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్క్ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, ఎక్సైజ్ సీఐ మమత, పలు శాఖల అధికారులు, గీత కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగవేత పై బిఆర్ఎస్ నిరసన



**మేడ్చల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై నిరసనగా మేడ్చల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు లు పాల్గొననున్నారని దయానంద్ యాదవ్ చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ?

## ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల్లోనే ఎంపిక చేయాలి

### ఎంపీడీవోకు వినతిపత్రం



**వలిగొండ, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ లు, సంయుక్తంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 33 ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీలు వేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాటిని గ్రామాలలో కాంగ్రెస్ కమిటీలుగా వేస్తున్నారు.గత ప్రభుత్వాలు కూడా ఇదే పద్ధతిలో కొనసాగినందున పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇంటి నిర్మాణ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు అన్ని రాజకీయ పార్టీల తోపాటు విద్యావంతులకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**కూసుమంచి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోని మల్లేపల్లిలో లారీ, బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలించేం దుకు సిద్ధంగా ఉన్న 300 బస్తాలు (సుమారు 150 క్వింటాళ్ల) రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి లారీ,బొలెరో వాహనంలో రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 150 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కూసుమంచి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## మహిళా రైతుకు.. ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించిన ఎమ్మెల్యే



**రామసముద్రం, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** రామసముద్రం మండలం చెంబకూర్ గ్రామంలో ఓ కార్యక్రమంలో పర్య టించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉపాధి రైతు మహిళా పసుపు ఒక మేత కోసుకొని వస్తుండగా ఆమెని ఆప్యాయతగా ఎమ్మెల్యే షాజహాన్ భాష పలకరించి ఆమె వేసిన పంట ఎలా ఉందని ఆమెను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాల రైతులకు అండగా ఉంటుందని ఎక్కడ పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆమెని ఎమ్మెల్యే పలకరించడంతో ఆపాడి రైతు మహిళ ఆనందంతో ఉప్పొంగిపోయింది.

## రైతులు గ్రామ సభలను వినియోగించు కోవాలి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** రైతులు గ్రామ సభలను వినియోగించుకోవాలిని ఆర్ఐ సుదర్శన్ తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపల్లె పంచాయతీ సచివాలయంలో సర్విరెడ్డిపల్లె రైతులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి, భూముల రీ సర్వే చేయిస్తోందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. రైతుల సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కొత్తపల్లె పంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తారనన్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి పథకాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకట లక్ష్మీ, విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలకు హాజరైన మంత్రి సతీమణి



**రాయచోటి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** చిన్నమండెం మండలంలోని మల్లూరు గ్రామంలో చింతం సుబ్బారెడ్డి గృహప్రవేశ వేడుకలలో శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పాల్గొని సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరితమ్మ గారు చింతం సుబ్బారెడ్డి నూతన ఇల్లు నిర్మించి గృహప్రవేశ కార్యక్రమానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో సుబ్బారెడ్డి గారు మరింత పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## కురబల కోటలో యువకుడి దారుణ హత్య



**రాయచోటి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోటకు చెందిన వేంపల్లె బాబ్జి కుమారుడు ఖాదర్ బాషా(25) స్థానికంగా చింతపండు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అదే ఊరికి చెందిన ప్రత్యర్థులు తమ దగ్గరి బంధువైన ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో శుక్రవారం రాత్రి పథకం ప్రకారం డంపింగ్ యార్డ్ వద్దకు తీసుకెళ్లి గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేసి నిందితులు పరారయ్యారు. అటుగా వెళుతున్న గ్రామస్తులు గుర్తించి హత్య జరిగిన విషయాన్ని ముదివేడు పోలీసులకు చేరవేశారు. వెంటనే మదనపల్లె రూరల్ సర్కిల్ సీఐ రమేష్, ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందితో ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి లోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరిశుభ్రతపై అవగాహన

### కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఫకీరప్ప



**కొడంగల్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప వెల్లడించారు. దౌల్తాబాద్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల కాటు వలనే తదితర రోగాలు సంక్రమిస్తాయని స్పష్టం చేశారు. కావున దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తదితర చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.డాక్టర్ తుల్జారాం, ఆరోగ్య కార్యకర్త మంగమ్మ, తదితర ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బినామీకి.. పెబ్బేరులో ఏం పని..?

- సంత విషయంపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం
- కరపత్రాలను ముద్రించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- మాజీ మంత్రి సింగిరెడ్డి వల్లే పెబ్బేరు ప్రజలు నష్టపోయారు
- పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు




**పెబ్బేరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** సంత విషయంపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని పెబ్బేరు సంత విషయం పై మీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మహానుభావుడు బినామీ నీలం గౌడ్ వల్లే పెబ్బేరు ప్రజలు నష్టపోయారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నో కబ్జాలు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఎంతోమందిని వేధించిన విషయం నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలిసిన విషయమే. గత కెసిఆర్ ప్రస్తుతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న నిరంజన్ రెడ్డి పెబ్బేరులో అక్రమంగా సంత భూములను ఆక్రమించుకున్నారనే ఆరోపణలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా మున్సిపల్ పాలకవర్గం చూస్తూ ఊరుకున్నారే తప్ప పాలకవర్గ సభ్యులు నోరు మెదపక పోవడం ఎంత వరకు సమంజసమో చెప్పాలని పెబ్బేరు పట్టణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు విమర్శించారు. మాజీ మంత్రి బినామీ నీలం గౌడ్ నీకు పెబ్బేరుతో ఏం పని, పెబ్బేరు కు ఒక శనిలా దాపరించినారు. ఎందుకు నీకు సంత మీద కన్ను పడింది. ఎందుకు కుట్రలు పన్నుతున్నావు అని అన్నారు. మా ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన ఖండించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కరపత్రాలను ముద్రించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి వల్లే పెబ్బేరు ప్రజలు నష్టపోయారు. బీఆర్ఎస్ నాయకులు కూలి పిల్లలను పెట్టుకొని కరపత్రాలు పంచుతున్నారని అట్టి కరపత్రాలో ఎలాంటి వాస్తవం లేదని ఇలాంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ముందు ముందు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవాడ రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకే బీఆర్ఎస్ నాయకులు ఈ కరపత్రాలు పంపిణీ చేశారని బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని కచ్చితంగా పెబ్బేరు పట్టణ ప్రజలకు న్యాయం జరుగుతుందని, సంత స్థలాన్ని సంతకే తీసుకువచ్చే విధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మేము మా సలహాలు ఎప్పుడు తీసుకోలేదు. ఇప్పుడు మీ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంది ప్రతిపక్షంలో ఉన్న వారు సలహాలు సూచనలు ఇస్తే తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పెబ్బేరు సంతను కాపాడుకోవడానికి అందరం కలిసి మెలిసి పని చేద్దామని ఆయన అన్నారు. ఈ కరపత్రాల విషయంలో మున్సిపల్ పాలగవర్గ సభ్యుల పాత్ర ఉందని మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు అన్నారు. ఒకవేళ వారి పాత్ర లేకపోతే ఎందుకు స్పందించడం లేదని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి మాజీ డైరెక్టర్ రాములు సత్యనారాయణ, ఎండి. షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ హెపటైటిస్ తో అప్రమత్తం

### శిశు వైద్యనిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి



**తాండూరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ప్రధానంగా కలుషితమైన నీరు త్రాగడం, కలుషిత ఆహార పదార్థాలు, పాలు తీసుకోవడం మూలాన వైరల్ హెపటైటిస్ వ్యాధి సంక్రమిస్తుందని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి కారణాలను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరల్ హెపటైటిస్ లక్షణాలు తెలిపారు. జ్వరం, వాంతులు, విపరీతమైన కడుపు నొప్పి, పసరికలు (పచ్చకామెర్లు), ఆకలి మందగించడం, బలహీనంగా ఉండడం తదితర ప్రాథమిక ఆరోగ్య లక్షణాలు తెలిపారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవించునని పేర్కొన్నారు. నివారణ ఈ వ్యాధి సోకిన 90 మందిలో ఎటువంటి ప్రమాదం వాటిల్లదని, విశ్రాంతి తీసుకోవడం, స్వచ్ఛమైన నీరు త్రాగడంతో వ్యాధి పూర్తిగా నయమవుతుందని భరోసా కల్పించారు. 7 శాతం నుండి 9 శాతం మందిని ఆస్పత్రిలో భర్తీ చేసుకొని వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. మిగిలిన ఒక శాతం మందిలో కాలేయం చెడిపోవడం, నోటి నుండి రక్తస్రావం జరగడం, కాలేయం అనారోగ్యానికి గురై, శరీరంలో అమ్మోనియం స్థాయి పెరిగి మెదడుకు ప్రమాదం కలిగే అవకాశం ఉంటుందని వెల్లడించారు. తద్వారా ప్రాణాపాయ పరిస్థితి దాపురించవచ్చునని పేర్కొన్నారు. కావున ఆరోగ్య నియమావళిలో భాగంగా స్వచ్ఛమైన, సురక్షితమైన మంచినీరు త్రాగడం, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకోవాలని హిత బోధ చేశారు. బయటి ఆహారాన్ని నిషేధించడం ఉత్తమం అన్నారు. చిన్నారులలో ఈ వ్యాధి సంక్రమించకుండా ఉండాలంటే ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని సూచించారు.

# ఈనెల 22వన ఛలో కలెక్టరేట్

**భువనగిరి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఆర్డిఓ, ఎమ్మార్పీఎస్ ముట్టడిలను విజయవంతం చేయాలి భువనగిరి టౌన్‌లో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ముఖ్య నాయకులుగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కద్తాల శ్రీనివాస్ సమావేశం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని 22వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కొనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి లక్ష 50 వేల కోట్లు ఉంటాయి. భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి. అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అట్టుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడతాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, సతీష్,సిద్ధు, నవీన్, లోకేష్, శివ,నితీష్ శిరీష మానస నివేదిత మహేందర్ పి.శివ, ఆకాష్ హరీష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలకు బెంచీలు అందజేత

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ధర్మపురి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పర్యటించారు. మల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవసేన,ఉపాధ్యాయులు,వి ద్యార్థులు ఎంపీకి ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లాపూ ర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విశాఖ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలకు 50 బెంచీలు ఎంపీ వంశీకృష్ణ అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవసేన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ తను విద్యార్థి దశలో చదువులో ఎక్కువ శ్రద్ధ కనబరచలేదని కానీ తన తాత స్వర్గీయ వెంకటస్వామి జీవితాన్ని చూసిన తర్వాత తాను ఎంతో స్ఫూర్తి పొందానని,విద్యార్థులు ఎవరూ తమను తాము తక్కువగా భావించవద్దని, గొప్పగా చదువుకుని తల్లిదండ్రులకు,గురువులకు, సమాజానికి మంచి పేరు తెవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తాత వెంకటస్వామి నెలకొల్పిన విశాఖ ట్రస్ట్ ను మరిన్ని సేవా కార్యక్రమాలతో వివేక్ వెంకటస్వామి నేను కలిసి తాత స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవసేన పాఠశాలకు ఒక బోర్ వెల్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,ఏఎంసి చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్,విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ,బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,నాయకులు పాలకుర్తి రాజేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి,గంధం మహిపాల్, పొన్నవేణి స్వామి,పొన్నం కృష్ణ పేరెంట్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు సుంచు మల్లేశం,ప్రధాన కార్యదర్శి వడ్కాపూర్ రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం




**జమ్మలమడుగు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** రాజా ఫౌండేషన్ నిర్వాహకులు రాధా మరియు కవి కవిత సేవలు ప్రశంసనీయమని జమ్మలమడుగు కోర్టు జిల్లా మేజిస్ట్రేట్ భార్గవి, మైలవరం ఎస్సై శ్యామ్ సుందర్ రెడ్డి అభినందించారు. శనివారం వారు ఈ విషయమై మాట్లాడుతూ రాజా ఫౌండేషన్ లో మంచి హాస్పిటాలిటీ ఉందని, వృద్ధులను బాగా చూసుకుంటున్నారని, వారికి మంచి ఆహారం, వైద్యం, సహాయం అందిస్తున్నారని కొనియాడారు. హెచ్ఐవి, అనాథ పిల్లలకు అందిస్తున్న సేవలు నిజంగా ప్రశంసనీయమన్నారు. వారికి కూడా మంచి ఆహారం, విద్య, అనుకూలమైన వాతావరణం అందిస్తున్నారని ఇది చాలా అభినందనీయమైన విషయం అని వివరించారు. రాజారెడ్డి లేని లోటు తెలియకుండ సేవలు కొనసాగించాలని సూచించారు.

## ఆర్డీఓను కలిసిన మాల మహానాడు నేతలు



**కడప, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** కడప ఆర్డీఓ పి.జాన్ ఇర్వీన్ ను శనివారం ఏపీ మాలమహానాడు కడప నగర అధ్యక్షుడు చెంచల డేవిడ్ సత్యరాజ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డీఓ కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జాకట విజయ శేఖర్ ఆధ్వర్యంలో అణగారిన వర్గాలు,బడుగు జీవుల అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేయాలని కోరారు. అర్హులైన ఆయా వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందించి ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపి మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు జేష్టాది భాస్కర్, ప్రొద్దుటూరు అధ్యక్షులు ఎర్రమసు సునీల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై... మరో పోరాటానికి ఎమ్మార్పీఎస్ సిద్ధం

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



**మధిర, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగులంతా సిద్ధంగా కావాలి అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మార్పీ ఎస్,ఎం ఎస్.పి,ఎం.ఎస్.ఎఫ్ ముఖ్య నాయకులు సమావేశం ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు కొండూరు రాజేష్ అధ్యక్షతన పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సునీల్ మాదిగ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందన్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగలంతా పోరుకు సిద్ధం కావాలి అన్నారు. ఈనెల 25న ఖమ్మం కేంద్రంగా ధర్మ యుద్ధం పేరుతో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో కనగపూడి శీను మాదిగ, ఊటుకూరు రత్నాకర్ మాదిగ,చిలక నాగరాజు మాదిగ, నూకల నాగేశ్వరరావు మాదిగ, రవీంద్ర మాదిగ,ఉపేంద్ర మాదిగ, రాయబారపు దాసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించామని ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ రావు తెలిపారు. స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లోని మార్చురీ నందు పులిచెర్ల సుజాత(36) అనే మహిళ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాక పోవడంతో శనివారం ఆసుపత్రి సిబ్బంది తనని సంప్రదించగా వెంటనే స్పందించి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, అహమద్ హుస్సేన్, కృపా అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న...
## చతుర్ధ పురోహిత స్మార్త మహాసభ

- రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల కుటుంబాలు పౌరోహిత్యాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయి
- వాస్తు, దుర్గా సప్తశతిచండీ విద్యల్లో పరీక్షలు
- ధూప దీప నైవేద్యాల స్కీంలో అర్చకత్వం చేస్తున్న వారికి వర ప్రదాయం
- ఆంధ్రప్రదేశ్ పురోహిత స్మార్త విద్వత్ మహాసభ గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి
- ఏపీ బిఎస్ఎస్ఎస్ సలహాదారులు విఎస్ మధుబాబు



**ఏలూరు/ద్వారకా తిరుమల, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ పురోహిత స్మార్త విద్వత్ ఈనెల 28వ తేదీన భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్ నందు చతుర్ధ పురోహిత స్మార్త మహాసభ నిర్వహిస్తు న్నట్లు ఆంధ్రప్రదేశ్ పురోహిత స్మార్త విద్వత్ మహాసభ గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి, ఏపీ బిఎస్ఎస్ఎస్ సలహాదారులు విఎస్ మధుబాబు తెలిపారు. పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తి గుర్తించాలని తమ సమాఖ్య లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల కుటుంబాలు పౌరోహిత్యాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తుందని మధుబాబు పేర్కొన్నారు. సమాఖ్య వెబ్సైట్ ద్వారా పురోహితుల వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 20 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు జరిగాయని ఆయన వెల్లడించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొన్న వారికి ఉచితంగా గుర్తింపు కార్డులను స్మార్త విద్వత్ మహాసభ అందజేసిందని తెలిపారు.

ఈ నెల 28న భీమవరంలో ఆశ్వలాయణ, అపస్తంభ, కాత్యాయణ, ద్రాహ్యాయణ, బోధాయణ, వైఖనస, పాంచరాత్ర, జ్యోతిష్య, వాస్తు, దుర్గా సప్తశతిచండీ విద్యల్లో పరీక్షలు నిర్వహించి పట్టా ప్రదానం చేస్తామన్నారు. ఈ నెల 20 లోపు పరీక్షలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హైందవ ధర్మ పరిరక్షణ కోసం ఒక కాపుగా నిలిచే ఆంధ్రప్రదేశ్ పురోహిత స్మార్త విద్వత్ మహా సభ లక్ష్యం చాలా పవిత్రమైందన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ఆలయాల్లో నిత్య ధూప దీప నైవేద్యాల స్కీం పునరుద్ధరించిన సందర్భంలో అర్చకత్వం చేస్తున్న వారికి ఈ పరీక్షలు వర ప్రదాయ మని మధుబాబు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన వారందరూ ఈ పరీక్షల్లో పాల్గొని విజయపత్రాలను అందుకోవాలని ఆకాంక్షించారు. మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లను సంప్రదించగలరు. 99126 26900, 89775 85886, 98496 44369.

## ఆర్టీసీలో అప్రెంటీషిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీకాకుళం, అక్టోబరు 19 (నిఘా న్యూస్):** ఆర్టీసీలో డీజిల్ మెకానిక్ ట్రేడ్ లో అప్రెంటిసషిప్ కోసం, ఐటిఐ పాసయిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో ఈ నెల 20నుండి 31వ తేది లోగా www apprenticeship. gov.in వెబ్సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు పరిశీలన నిమిత్తం నవంబర్ 7 వ తేదీన ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా వి.టి. అగ్రహారం లోని ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలు, సందేహాలు నివృత్తి కోసం 08922-294906 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.


## ఎస్ఏ 1 పరీక్షలతో విద్యార్థుల్లో మనో ధైర్యం
### ప్రిన్సిపల్ సరస్వతి



**తాండూరు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఈనెల అక్టోబర్ 21వ తేదీ నుండి సంగ్రహణాత్మక (ఎస్ ఎ1) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ సరస్వతి వెల్లడించారు. తాండూరు పట్టణ సమీపంలోని రాజీవ్ గృహకల్ప దగ్గర్లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి మాట్లాడుతూ ఎస్ ఎ 1 పరీక్షలలో విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాయడంతో విద్యార్థులు చదువుకున్న స్థాయి స్పష్టంగా తెలిసిపోతుందని అన్నారు. తద్వారా విద్యార్థుల స్థాయిని బట్టి ఇంకా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారు సైతం ఉన్నత శ్రేణిలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తారని వెల్లడించారు. 21వ తేదీన ఉదయం 9 గంటల 15 నిమిషాల నుండి పరీక్షలు ప్రారంభమవుతాయని మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పరీక్షలు ముగుస్తాయని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరు కావాలని కోరారు.

# నాగావళి నదికి రక్షణ గోడ

- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, అక్టోబరు 19 (నిఘా న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తనకు వచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుని సీఎం చంద్ర బాబు దృష్టికి, ఇతర శాఖల మంత్రుల దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్తూ వాటికి పరిష్కారం అందించే దిశగా కృషి చేస్తూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యాసగా,శ్వాసగా ముందుకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కదులుతు న్నారు. విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో టీడీపీ ప్రతినిధులతో సమావేశం అనంత రం ఎమ్మెల్యే గొండు శంకర్ సీఎం చంద్రబాబు నాయుడును కలుసుకొని నియోజకవర్గ సమస్యలపై నివేదికలను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో మాట్లాడుతూ బందరువానిపేట, పీజీపేటలో ఫిష్ ల్యాండింగ్ జెట్టీ నిర్మాణం కోసం, నాగావళి నది కొత్త వంతెన వద్ద కుడివైపు రక్షణగోడ నిర్మాణం కోసం, వంశధార నది కళింగపట్నం వద్ద సముద్రంలో కలిసే దగ్గర గ్రోన్, దిశ మార్పు కోసం గోడ నిర్మాణం చేపట్టాలని, కళింగపట్నం బీచ్ అభివృద్ధి కోసం,అదే విధంగా నాగావళి నది పీజీపేట దగ్గర సముద్రం కలిసే దగ్గర బీచ్ ఎంక్రోచ్‌మెంట్ అవ్వకుండా గోడ నిర్మాణం కోసం ప్రతిపాదనలను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు ఎమ్మెల్యే వివరించారు. వీటిపై ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చర్చిస్తూ సానుకూ లంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. నివేదికలను సిద్ధం చేయాలని త్వరలో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి పరిష్కారం చూపేందుకు సిద్ధమైన గొప్ప విజన్ కలిగిన నాయకుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల సహకారంతో త్వరలో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తున్న మనసున్న ఎమ్మెల్యే గొండు శంకర్ అంటూ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ ఆస్పత్రిలో దారుణం

- శస్త్ర చికిత్స చేసే సమయంలో మూత్రనాళాన్ని కట్ చేసిన డాక్టర్లు
- తిరిగి ఆపరేషన్ నిర్వహించిన ఆగని యూరిన్
- ఆసుపత్రి ఎదుట బాధితుల బంధువుల బైఠాయింపు



**మేడ్చల్, అక్టోబర్ 19(నిఘా న్యూస్):** ఓ మహిళ మూత్రణాలని సీఎంఆర్ ఆస్పత్రి వైద్యులు నిర్లక్ష్యంగా కట్ చేయడంతో యూరిన్ లీకేజీ సమస్యతో బాధపడుతున్న ఘటన చోటు చేసుకుంది .బాధిత మహిళ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణానికి చెందిన అరుణ(42) రక్తహీనత సమస్యతో బాధపడుతూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ ఆసుపత్రిలో చేరారు. ఇంతలో గర్భసం చికి వాపు రావడంతో చికిత్స చేసి తొలగించారు. ఆ తర్వాత కూడా రక్తహీనత సమస్య ఉండడంతో డాక్టర్ల సూచనల మేరకు మూడు నెలపాటు మందులు తీసుకున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో 22ఏప్రిల్ 2024 నాడు గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో బాధిత మహిళకు హిస్టరెక్టమీ లాపరోస్కోపీ ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన డాక్టర్లు ఎలాంటి సమస్యను గుర్తించలేదని 100మందిలో ఒకరికి ఇలా జరుగుతుందని చెప్పారు.ఆపరేషన్ చేసిన 15రోజుల తర్వాత సదరు బాధిత మహిళ అరుణకు స్పృహ లేకుండా యూరిన్ లీకేజీ సమస్య ఉత్పన్నం కావడంతో డాక్టర్లకు తెలిపారు. పరీక్షలు నిర్వహించిన వారు హిస్టరెక్టమీ ఆపరేషన్ చేసే సమయంలో మూత్రనాళం పైపు కట్ అయిందని తిరిగి 4నెలల తర్వాత ఆపరేషన్ చేయాలని సూచించారు.దీంతో తిరిగి 29ఆగస్టు 2024 నాడు యూరాలజీ డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో సదరు బాధిత మహిళ అరుణకు ఆపరేషన్ చేశారు.ఆపరేషన్ అనంతరం కూడా యూరిన్ లీకేజీ సమస్య కొనసాగుతుందని బాధిత మహిళ కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యూరిన్ లీకేజీ సమస్యకు ఆస్పత్రి వైద్యులే కారణమని శనివారం హాస్పిటల్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా డీఎంహెచ్ వో,ప్రభుత్వం స్పందించి సీఎంఆర్ హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# విగ్రహాన్ని ధ్వంసం చేసిన పశువు





- పోలీసుల విచారణలో వెల్లడైన అంశాలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న హిందు సంఘాలు
- ప్రజలను తప్పు త్రోవ పట్టించకండి : డిఎస్పి సత్తయ్య గౌడ్

**సంగారెడ్డి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** ఇటీవల సదాశివపేట పట్టణం 11 వార్డు హనుమాన్ మందిరంలో వినాయక విగ్రహం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదు రావడంతో పోలీసు విచారణ చేపట్టడం జరిగిందని డిఎస్పి సత్తయ్య గౌడ్ తెలిపారు. శనివారం పట్టణ పోలీస్టేషన్ విలేకరుల సమావేశంలో ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. 15 తేది రాత్రి నుంచి సీసీ ఫుటేజ్ పరిశీలిస్తే 16 ఉదయం 4:30 గంటల వరకు సీసీ కెమెరాలు పరిశీలించిన 10 మంది వరకు భక్తులు దేవాలం వచ్చి పూజలు చేసి వెళ్లారని పేర్కొన్నారు. అందరినీ విచారించడం జరిగిం దని కొందరు విగ్రహం బాగానే ఉందని మరి కొందరు చూడలేదని తెలుపా రన్నారు. ఉదయం 8.గంటల 20 నిమిషాల వరకు ఎవరు భక్తులు తెలుప లేదనీ పేర్కొన్నారు. 9.20 నిమిషాలకు మరి కొందరు ఆలయ కమిటీ సభ్యుల దృష్టికి తీసుక రావడం జరిగిందని.ఆ తరువాత గమనిస్తే ఉదయం సమయం లో వర్షం రావడం తో పశులు గుంపు గుడి అవరనలోకి వచ్చి నిలిచి ఉండటం జరిగిందని తెలిపారు. దేవాలయం వచ్చిన భక్తుడు పశు వులను అక్కడికి పంపించడం జరిగిందని తెలిపారు. పశువులను పంపించే సమయంలో ఓ పశువు గర్భగుడిలో నుంచి వచ్చిందని తెలిపారు. హనుమాన్ దేవాలయంలో దేవుడి పై ఉన్న పూల మలను పశువు తినే సమయం ఆ ప్రదేశం అయిల్ బండపై ఉండటం జారీ పడి దేవుని విగ్రహంపై పడటం వల్లే విగ్రహం ధ్వంసమైయిందని పేర్కొన్నారు. ఆ స్థలంలో పశువు వెంట్రుకలు లభ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు. మానవ తప్పిదం వల్ల ఈ ఘటన జరుగలేదని పశుతప్పిదం వల్లే జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గ్రహించాలని సూచించారు. కొన్ని హిందు సంఘాలు ఆందోళనలు చేపట్టి ప్రజలను తప్పు త్రోవ పట్టించారని తెలిపారు. చట్టం దృష్టిలో అందరు సమానులేనన్నారు. పుకార్లు నమ్మి ప్రజలు ఆందోళన చెందరాదని పేర్కొన్నారు. త్వరలో గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మహేష్కుమార్ గౌడ్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## మానవాళికి భగవద్గీత పుస్తక ప్రసాదం

జీవితంలో విజయాలకు మార్గదర్శకం కానున్న భగవద్గీత పట్టణం
శ్రీవారి ధర్మ ప్రచార పరిషత్ కర్నూలు నిర్వాహకులు డా. మల్లు వేంకటరెడ్డి



**కర్నూలు, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉచితంగా అందిస్తున్న మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం ప్రతి విద్యార్థికి అందేలా పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, శ్రద్ధ వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు రెండు లక్షల పుస్తకాలు మన జిల్లాకు అందించినట్లు తెలిపారు. ఈ 30పేజీల పుస్తకంలో మానవ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఎదురయ్యే సవాళ్ళను ఎలా అధిగమిం చాలో తెలుపుతుందని, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోగలరు.

## దామల చెరువు ఆనకట్ట గేటుకు మరమ్మత్తులు
### పాకాల జడ్పిటీసి నంగా పద్మజా రెడ్డి



**చంద్రగిరి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** సాక్షి)పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పరిధిలోని దామలచెరువు ఆనకట్ట గేట్ విరిగిపోయినట్టు సమాచారం రావడంతో వెంటనే స్పందించి పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,ఎంపీడీఓ శశికళ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పలు చెరువులలో వర్షపు నీరు చేరాయి.ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.సురేష్,ఈ.ఓ యుగంధర్ సంఘటనా స్థలానికి చేరుకుని,స్థానికుల సహాయంతో గేట్ సరి చేయించారు. నీరు వృధా కాకుండా నిల్వ చేశారు.ఏమి ప్రమాదం జరగక పోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దామలచెరువు ఈఓ యుగంధర్, టిడిపి నాయకులు రఘుపతి నాయుడు,చిన్నబ నాయుడు, కోటి, పురుషోత్తం నాయుడు,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయాలపై దాడుల పట్ల నిరసన
### సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ కమిటీ



**అంబర్‌పేట్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంపై జరిగిన దాడి ఘటన వెనుక ఉన్న కుట్ర పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది.ముత్యాలమ్మ దేవాలయం పై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ కమిటీ చైర్మన్ పుట్టి యాదగిరి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు యమన్ సింగ్ లా ఆధ్వర్యంలో సభ్యులు శనివారం అంబర్ పేటలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపై దాడులు తీవ్రమైయా యని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో చంద్రాయన్ గుట్ట, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్, మాసబ్ ట్యాంక్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాలపై దాడులు జరిగాయని వారు తెలిపారు. దేవాలయాలపై జరుగుతున్న దాడి ఘటనలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో దేవాలయాల పరిరక్షణ కమిటీ కోశాధికారి కాశీబుగ్గ బాబురావు, నగర కన్వీనర్ తూర్పు రామచందర్ ముదిరాజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సదానంద్, కార్యదర్శి జీకే రెడ్డి, చిలుక చంద్రశేఖర్, మంద్యాల కృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, దశరథ్ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసు మాముల గ్రామ సర్వే నం.422 లో చేపట్టిన అక్రమ షెడ్లు, తట్టిఖాన గ్రామం సర్వే నం.26లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను శనివారం రెవెన్యూ అధికారులు జేసిబితో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేని నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గోల్నాకలో వృద్ధ దంపతుల దారుణ హత్య

- హత్య చేసి బంగారు నగలను దోచుకెళ్లిన దుండగులు
- దుండగుల కోసం తీవ్రంగా గాలిస్తున్న పోలీసులు



**అంబర్‌పేట, అక్టోబర్ 19(నిఘా న్యూస్):** ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసి ఇంట్లో ఉన్న విలువైన బంగారు నగలను దోచుకెళ్లిన సంఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా పోచంపాడుకు చెందిన పొద్దుటూరు లింగారెడ్డి(80), ఊర్మిళాదేవి(75) దంపతులు ఏళ్ల క్రితం హైదరాబాద్ కు వచ్చి బాగ్ అంబర్ పేట్ సాయిబాబా నగర్ కాలనీలో మూడంతస్తుల భవనాన్ని నిర్మించుకొని ఉంటున్నారు. వీరికి శ్రీలత, ఉమా, లక్ష్మి ముగ్గురు కుమార్తెలు. కాగా ముగ్గురు కూతుర్లకు పెళ్లిళ్లు కాగా, పెద్ద కూతురు శ్రీలత కొంపల్లిలో ఉంటుండగా ఇద్దరు కూతుళ్లు యుఎస్ లో ఉంటున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో మేనేజర్ గా పని చేసిన లింగారెడ్డి పదవి విరమణ పొందారు. ప్రస్తుతం సాయిబాబా నగర్ లోని ఇంట్లో లింగారెడ్డి ఆయన భార్య ఇద్దరు కింది అంతస్తులో ఉంటుండగా, మిగతా మూడు అంతస్తులను అద్దెకిచ్చారు. ఒంటరిగా ఉంటున్న దంపతులను టార్గెట్ చేసిన గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి లింగారెడ్డి,ఊర్మిళాదేవి తలపై రాడ్లతో కొట్టి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం దుండగులు ఊర్మిళాదేవి వంటిపై ఉన్న నగలను, బీరువాలో దాచిన బంగారు ఆభరణాలను దోచుకుని పారిపోయారు. శనివారం అమెరికాలో ఉంటున్న కూతురు తల్లిదండ్రులకు ఫోన్ చేయగా లింగారెడ్డి దంపతులు లిఫ్ట్ చేయలేదు. దీంతో అనుమానం వచ్చిన కూతురు, అల్లుడు హైదరాబాద్ లో ఉంటున్న తమ బంధువు ఒకరికి ఫోన్ చేసి ఇంటికి వెళ్లి చూడమని చెప్పారు. దీంతో అతను మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో సాయిబాబా నగర్ లోని ఇంటికి వచ్చి చూడగా బెడ్ పై లింగారెడ్డి, బాత్రూంలో ఊర్మిళా దేవి మృత దేహాలు కనిపించాయి. ఇద్దరి తలపై గాయలై రక్తపు మడుగులో పడి ఉండి మృతదేహాలు కుళ్ళిన స్థితిలో ఉండడంతో ఆందోళన చెందిన ఆయన 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అదనపు డీసీపీ జె.నర్సయ్య, కాచిగూడ ఏసిపి రఘు, అంబర్ పేట్ డి ఐ, ఎస్సైలు విజయ్, మౌనికలు సిబ్బందితోపాటు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం క్లూస్ టీంను, డాగ్స్ స్క్వాడ్ను రప్పించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలాన్ని ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి పరిశీలించారు. దొంగతనానికి వచ్చి దుండగులు దంపతులను హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అంబర్ పేట పోలీసులు సిసి పుటేజీల ఆధారంగా వృద్ధ దంపతులను హత్య చేసిన నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ నరసయ్య మీడియాతో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో టిఫిన్ కోసం లింగారెడ్డి ఇంటికి వచ్చిన వ్యక్తి వారిని చూశారని, అదే రోజు సాయంత్రం దుండగులు ఇంట్లోకి దంపతులను హత్య చేసి ఉండవచ్చని తెలిపారు. దంపతులకు తెలిసిన వ్యక్తులే ఈ హత్యలు చేసి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సి సి ఫుటేజీల ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని ఆయన తెలిపారు. కేసును అంబర్ పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com